GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 05-03-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# కాంట్రాక్టర్ల హవా...!!



- నాణ్యత ప్రమాణాలు లేకుండా రోడ్ల నిర్మాణం
- దుర్వినియోగం అవుతున్న ప్రజాధనం
- అధికారుల సాంకేతిక పర్యవేక్షణ కరువు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం కృష్ణారావుపేట - సూరారం ప్రధాన రహదారి నిర్మాణం జరిగి వారం రోజులు కాకుండానే రోడ్లపైన కంకర తేలడం, రోడ్డు మధ్యలో పగుళ్లు తీయడం సదరు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలకు అద్దం పట్టినట్టుంది. ఇలాంటి నాణ్యత లేని రోడ్ల వల్ల తరచూ మరమ్మతులు అవసరమై, వనరుల వృథా, పర్యావరణ ఉద్గారాలు మరియు ప్రజాధనం వృథా అవుతుంది. సంబంధిత అధికారుల సాంకేతిక పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్ల నిర్మాణంలో లోపాలు తలెత్తుతున్నాయి. తక్కువ నాణ్యత గల సిమెంట్, తారు మరియు కంకర వాడటం వల్ల నిర్మాణంలో లోపాలు తలెత్తడం అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. నాణ్యతలేని రోడ్ల నిర్మాణం కారణంగా కొద్దిపాటి వర్షాలకే సిమెంటు, తారు రోడ్లు దెబ్బతిని, గుంతలు తేలి, ప్రమాదకరంగా మారుతున్నాయి. నిధుల దుర్వినియోగం, నాసిరకం మెటీరియల్ వాడకం, పర్యవేక్షణ లోపం వల్ల రోడ్ల మన్నిక తగ్గి, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, లోపాలు ఉంటే చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించిన ప్రజా ప్రతినిధుల అండదండలతో కాంట్రాక్టర్లు నాసిరక్కలు రోడ్ల నిర్మాణానికి తెరలేపుతున్నారు.



# ప్రమాదవశాత్తు ఆమనగల్లు జాతరలో అపశృతి..!

- పలువురి భక్తులకు తీవ్రగాయాలు
- అగ్నిగుండం దాటుతున్న క్రమంలో ఘటన
- చాకచక్యంగా స్పందించిన వేములపల్లి, మాడుగులపల్లి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది



7లో

# రెండో రోజు రంగుల పండుగ ..

### మంచిర్యాలలో జోష్‌గా హోలీ సంబరాలు

**మంచిర్యాల, (క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంతో పాటు సింగరేణి కార్మిక కుటుంబాలు బుధవారం రెండో రోజు హోలీ పండుగను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం హోలీ పండుగ రోజున చంద్రగ్రహణం ఉండటంతో పండితుల సూచనల మేరకు చాలామంది హోలీ వేడుకలను వాయిదా వేసి బుధవారం ఘనంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు రంగురంగుల గులాలును చల్లుకుంటూ ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# క్యాతనపల్లి ఎన్నికల రగడ కీడు ఎవరికి? మేలు ఎవరికి?





**మంచిర్యాల (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ రాజకీయ రగడ మరోసారి ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చింది. ప్రజా స్వామ్య బద్ధంగా జరిగిన ఎన్నికల పక్రియలో ప్రజల నిర్ణయానికి తూట్లు పొడిచేలా నేతల తీరు ఉంది. ఎప్పుడు చైర్మన్ ఎన్నిక పక్రియ ఉంటుందో ఎవరికి కీడు జరుగుతుందో? ఎవరికి మేలు జరుగుతుందో? తెలియని గందరగోళం నెలకొంది. రాజకీయ నేతల అహంకారానికి ఈ ఎ న్నిక నిదర్శనంగా నిలిచిందనే అభిప్రాయం క్యాతన పల్లి మున్సిపాల్టీ ప్రజలలో నెలకొంది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల తర్వాత చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలు, వాగ్వాదాలు, చివరకు రాళ్లు రువ్వు కునే స్థాయికి చేరుకోవడం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. ఫలితంగా చైర్మన్ ఎన్నిక వాయిదా పడటం స్థానిక ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలించింది. ఈ రాజకీయ సంక్షోభంలో ప్రధానంగా రెండు శక్తులు తలపడుతున్నాయి కాంగ్రెస్ వర్గం తరపున చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మరోవైపు బిఆర్ఎస్ తరపున మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్. ఒకరు అధిష్ఠానం మెప్పుకోసం ఆధిపత్యాన్ని చాటుకోవాలనుకుంటే, మరొకరు రాజకీయ పునర్వైభవం కోసం పోరాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఆధిపత్య పోరుతో అభివృద్ధికి అడ్డుకట్ట

మున్సిపల్ చైర్మన్ పదవి సాధించడమే లక్ష్యంగా రెండు వర్గాలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటూ పరిస్థితిని ఉద్రిక్తం చేశాయి. సమావేశాలు వాగ్వాదాలకు, తోపులాటలకు దారి తీసి చివరకు చట్టసంక్షోభ పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రజాస్వామ్య ప్రక్రియ అయిన చైర్మన్ ఎన్నిక వాయిదా పడటం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసింది. “మా ఓటుతో గెలిచిన వారే మా అభివృద్ధిని అడ్డుకుంటే, మేమెవరిని నమ్మాలి?” ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించే తీరు ఇదేనా అని క్యాతనపల్లి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పనులు నిలిచిపోవడం, పరిపాలనా నిర్ణయాలు ఆలస్యం కావడం, అధికార యంత్రాంగం స్పష్టత లేకుండా ఉండటం ఇవన్నీ ప్రజా సంక్షేమానికి అడ్డుకట్ట వేయడమేనని ప్రజలు మండిపడుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, అభివృద్ధి వాగ్దానాలు ఎక్కడ? అధికార పోరులో ప్రజా సమస్యలు పక్కన పడిపోయాయి. డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మత్తులు, తాగునీటి కొరత, పారిశుధ్య లోపాలు పరిష్కారం కోసం ఎదురుచూస్తుండగా నాయకులు మాత్రం కుర్చీ కోసం తలపడుతున్నారు. ఓటరు ఆగ్రహం రేపటి ఎన్నికల్లో ఎలా ప్రతిఫలిస్తుందో చూడాలి. రాజకీయ ఆధిపత్యం కోసం నడిచే ఈ పోరులో చివరకు శిక్ష అనుభవించేది ఎవరు? ప్రజలేనా? లేక ప్రజల తీర్పుతో నాయకులేనా?

### కీడు ఎవరికి? మేలు ఎవరికి?

ఈ రగడతో తాత్కాలికంగా ఒక వర్గానికి రాజకీయ లాభం కలిగినా, దీర్ఘకాలంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రతిష్ఠ దెబ్బతింటోంది. పెట్టుబడులు, అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ నిధుల వినియోగం ఆలస్యమవుతున్నాయి. ప్రజలు కోరేది ఆధిపత్యం కాదు, అభివృద్ధి. ప్రతీకారం కాదు, పరిపాలన. కుర్చీ కోసం కాకుండా సం క్షేమం కోసం నాయకులు పనిచేయాలని వారు ఆశిస్తున్నారు. ఇరువురు నేతలు ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఆధిపత్య పోరుకు ముగింపు పలికి, ప్రజాస్వామ్య ప్రక్రియను గౌరవించి, మున్సిపల్ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలి. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఓటరు తీర్పు మరింత కఠినంగా ఉండొచ్చు. క్యాతనపల్లి రగడరాజకీయ నాయకుల అహంకారానికి ప్రతిబింబమా? లేక ప్రజాస్వామ్యానికి పరీక్షనా అనేది ? సమాధానం త్వరలోనే బయటపడనుంది.

# ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాదించాలి...

**కొత్తగూడెం :** ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) చివరి నెల మార్చిలోకి వచ్చామని ఈ సంవత్సరం కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణనకు మొదటి ప్రాధాన్యతను ఇస్తూ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా జి.ఎం కార్యాలయంలో బుధవారం కొత్తగూడెం ఏరియాలోని విభాగాధిపతులు, అధికారులతో జిఎం చాంబర్ లో కొత్తగూడెం ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకతలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత వివిధ విభాగాల అధిపతులు, అధికారులతో చర్చించడం జరిగింది. అలాగే నూతనంగా అనుమతులు తీసుకున్న వికే కోల్ మైన్స్ నుండి మట్టి తొలగింపు పనులు త్వరిత గతిన పూర్తి చేసుకొని బొగ్గు వెలికితీతకు కృషి చేయాలని వీకే కోల్ మైన్స్ సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు గారికి మరియు ఇతర సంబందించిన అధికారులకు తెలియజేస్తూ, రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నుండి బొగ్గు రవాణాకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉత్పత్తి అయిన బొగ్గును రవాణా చేయాలని ఆర్.సి.హెచ్.పి సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది.

# గర్భం దాల్చి ప్రసవించిన మైనర్ బాలికపై కన్నేసింది ఎవరు?

## నిందితుడు పోలీసులు అదుపులో ఉన్నట్లు సమాచారం?

## గర్భగటనపై విస్తరిపోయే విషయాలు

## విద్యార్థిని మోసగించిన యువకుడితో పాటు మరి కొంతమంది ఉన్నట్లు సమాచారం?

## బాత్రూం బేసిన్ లో కుక్కేసిన మృత శిశువుపై డిఎన్ఏ పరిశీలన

## విద్యార్థిని ఉండే ఎస్ఎంఎస్ హాస్టల్ వార్డెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం :** ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాల నే తల్లిదండ్రుల ఆశలు మధ్యలోనే ఆవిరైపోతున్నాయి, ప్రస్తుతం వస్తున్న సెల్ ఫోన్లు కానీ, సినిమాల ద్వారా యువతీ, యువకులు పక్కదారి పడుతున్నారు, పాఠశాలల్లో, కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియకుండానే పక్కదారి పడుతుండటంతో తల్లిదండ్రులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండి పోవాల్సిన పరిస్థితి నేడు నెలకొంది, కొంతమంది విద్యార్థిని విద్యార్థులు బాల్యంలోనే తల్లిదండ్రులకు తెలియకుండానే ప్రేమలో పడటం నేడు కామన్ గా మారిపోయింది, వారి ప్రేమ విఫలం కావడంతో కొంతమంది ప్రేమ జంటలు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు రోజు అక్కడక్కడ వినిపిస్తూనే ఉన్నాయి, కానీ పాల్వంచలో ఒక మైనర్ బాలిక గర్భం దాల్చి ఇంటర్మీడియట్ పరీక్ష రాసేందుకు వెళ్లి బాత్రూం లోనే మృత శిశువుకు జన్మనిచ్చి ఆ శిశువును బేసిన్ లో కుక్కేసిన సంఘటన తీరును తలుచుకుంటే ఇంకా రాను రాను ఏమేమి చూడాల్సిన, చూడని, వినని సంఘటనలు జరుగుతాయేమోనని విద్యార్థినుల తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు, ఇక ఆడపిల్లలకు చదువుల సరస్వతి వడిలో రక్షణ కరువవుతుందా? పిల్లల పట్ల తల్లిదండ్రుల బాధ్యత ఒకింత ఉండాల్సి ఉంది కానీ, మరోవైపు పాఠశాలల్లో కళాశాలలోని విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుల బాధ్యత కూడా అంతే తీసుకోవాలి, ఇకపోతే గత నాలుగు రోజుల క్రితం పాల్వంచ మైనర్ బాలిక గర్భం దాల్చి మృత శిశువుని జన్మించిన బాలిక గర్భగటన విషయంపై పోలీసులు ఏ మేరకు విచారిస్తున్నారు, బాలిక మృత శిశువుని జన్మించి బాత్రూంలో కుక్కేసిన అవయవాన్ని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో డిఎన్ఏ టెస్ట్ కోసం భద్రపరిచి ఉంచారు, అసలు మైనర్ బాలిక గర్భం దాల్చడానికి గల కారకుడు ఎవరు ?అనే విషయంపై పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం, బాలికపై అసలు కన్నేసింది ఎవరు? ఈ విషయంలో ఒక యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది, ఆ యువకుడితో పాటు మైనర్ బాలికను మోసగించిన వారిలో మరి కొంతమంది ఉన్నట్లు సమాచారం? ఇదిలా ఉండగా మైనర్ బాలిక బాత్రూం బేసిన్ లో కుక్కేసిన మృత శిశువుని స్థానిక పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో డిఎన్ఏ టెస్ట్ నిమిత్తం భద్రపరిచి ఉండగా ఈ టెస్ట్ పరిశీలన కోసం హైదరాబాదు నుంచి డిఎన్ఏ పరిశీలన సిబ్బంది నిర్వహకులు పాల్వంచకు వచ్చి మృత శిశువు నమూనా తీసుకొని వెళ్ళినట్లు సమాచారం, కాగా మైనర్ బాలిక గర్భ ఘటన విషయంపై జిల్లా కలెక్టర్ అంకిత్ సమగ్ర విచారణ జరిపిన అనంతరం బాలిక ఉండే ఎస్ఎంఎస్ హాస్టల్ వార్డెన్ ను జిల్లా కలెక్టర్ అంకిత్ సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు కూడా జారీ చేశారు, ఏదేమైనాప్పటికీ మైనర్ బాలిక గర్భగటన విషయంపై బాలికను మోసగించిన వారిపై పోలీసులు మరింత సమాచారం కోసం విచారణ చేస్తున్నారు

# ఘనంగా సర్పంచ్ ఆవుల సుందర్ జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్నకపర్తిలో ఘనంగా సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ జన్మదిన వేడుకలు చిన్నకపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు బుధవారం గ్రామంలో మరియు పరిసర ప్రాంతాల్లో అత్యంత వైభవంగా, సేవా కార్యక్రమాల మధ్య జరిగాయి. ఆధ్యాత్మిక సేవలతో ప్రారంభం ఉదయం సర్పంచ్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ అంబికా రాజా రాజేశ్వరి దేవాలయంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు మొక్కులు చెల్లించుకున్నారు. ముఖ్య అతిథుల సమక్షంలో వేడుకలుఅనంతరం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మర్యాదపూర్వకంగా కలిసి, వారి సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. ఎమ్మెల్యే సర్పంచ్ సుందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని ప్రజా సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆదరణ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు పుట్టినరోజును పురస్కరించుకుని వట్టిమర్తి వద్ద ఉన్న ఆదరణ వృద్ధాశ్రమంలో మానవత్వాన్ని చాటుకున్నారు. వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమవాసులకు పండ్లు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ మా పిల్లల పుట్టినరోజులైనా, నా పుట్టినరోజు అయినా ఈ ఆశ్రమంలో జరుపుకోవడం మాకు ఎంతో తృప్తినిస్తుంది. వృద్ధులకు మాకు చేతనైన సాయం ఎల్లప్పుడూ అందిస్తూనే ఉంటాం.పాల్గొన్న ప్రముఖులు ఈ వేడుకల్లో సర్పంచ్ పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు బెల్లంకొండ






లావణ్య రఘు (ఉపసర్పంచ్) పల్లపు పరమేశ్వరి ప్రశాంత్, దేశపాక మధు (వార్డు మెంబర్లు) వలిగొండ లింగమ్మ సోమయ్య (మాజీ సర్పంచ్) ఎడ్ల శ్రీశైలం (మాజీ వార్డు మెంబర్) పొలిమేర దశరథ (సామాజిక కార్యకర్త) పొలిమేర శంకర్ (కాంగ్రెస్ పార్టీ నాయకులు) మరియు ఇతర గ్రామాభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తురక కాశలకై అసెంబ్లీలో ప్రస్తావించండి

**హరీశ్ రావుకు వినతి**

**హైదరాబాద్, మార్చి 04(క్రైమ్ మిర్రర్):** రానున్న అసెంబ్లీ సమావేశంలో తురక కాశ సమస్యలపై గళం విప్పాలని తురక కాశ నాయకులు హరీష్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. తురక కాశ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ మాట్లాడుతూ.... తురక కాశలు బండల కింద చితికి పోతున్న పట్టించుకునే ఆదుకునే నాధుడే కరువయ్యారని,తమను గుర్తించి తమ అభివృద్ధికి కృషి చేయాలని, సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా అసెంబ్లీలో తమ గురించి మట్లాడాలని కోరారు. హరీష్ రావు మాట్లాడుతూ.. అసెంబ్లీలో తప్పకుండా ప్రస్తావిస్తానని, తురక కాశల అభివృద్ధి గురించి కృషి చేస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్, లీగల్ సెల్ అడ్వైజర్ యామిన్ భాషా, ఉపాధ్యక్షులు షాదుల్లా,వలీ,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గౌస్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు షేక్ మౌలాన, నాయకులు అబ్దుల్ కరీం, గౌస్,రషీద్,హైదర్, ఖధార్,ఆలీ, ఖాసీం, రుక్కుద్దీన్, కరీం, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లానూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడుగా పాలకుర్తి కృష్ణ నియామకం**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర చైర్మన్ డా.చీమ శ్రీనివాస్ హాజరై పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ పాలకుర్తి కృష్ణ ను వీరితోపాటు మరికొందరిని నియమిస్తూ నియమక పత్రాలను అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మీడియా ఇన్చార్జి మందా వెంకటేశ్వర్లు , రాష్ట్ర కార్యదర్శి అశోక్ సింగ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ ఎస్ రెడ్డి , పాలేరు నియోజకవర్గం ఇన్చార్జిగా ఎదురుగట్ల చిట్టిమల్లు మరియు జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు , రామకృష్ణ , అవిబియా ధనలక్ష్మి , కృష్ణ బాబు తదితరు పాల్గొన్నారు .



# వైభవంగా కనకదుర్గ అమ్మవారి దేవాలయ 23వ వార్షిక మహోత్సవం

**హాజరైన ఎమ్మెల్యే వేముల ,పూర్ణకుంభంతో స్వాగతం ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ,ఆశీర్వాదం అందించిన అర్చకులు**

**చైర్మన్, డైరెక్టర్లకు అభినందన**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయ 23వ వార్షిక మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. ఆయనకు ఆలయ చైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్, అర్చక బృందం, డైరెక్టర్లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని, గణపతి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి మొదటినుంచి ఎంతో కృషి చేస్తున్నానని తెలిపారు. ఆలయాన్ని మరింతగా విస్తరించేందుకు నిధులు సాధిస్తానని తెలిపారు. ఆలయ కమిటీ వారు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించడం పట్ల ఆయన కమిటీ చైర్మెన్, డైరెక్టర్లను అభినందించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. అర్చకులు వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో అమ్మవారికి పంచామృతాలతో క్షీరాభిషేకము గణపతి పూజ దుర్గా దుర్గా హోమము వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, కౌన్సిలర్లు బొబ్బల సందీప రామ్ రెడ్డి కోనేటి ఎల్లయ్య జిట్రిపోతుల సత్యనారాయణ కుక్కల మోహన్ ఏర్పుల పరమేష్ నాగిళ్ల సుధాకర్ ఎస్కె నజీమా మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ



మార్కెట్ చైర్మన్ పందిరి శ్రీనివాస్, సర్పంచులు కాటం వెంకటేశం ఆవుల సుందర్, నాయకులు పాటి మాధవరెడ్డి పాటి నర్సిరెడ్డి వనమా వెంకటేశ్వర్లు, ఎద్దులపురి కృష్ణ, పిశాటి భీష్మారెడ్డి, బెల్లి సత్తయ్య గాలి యాదగిరి, దేశపాక రాజేష్ జిట్ట రవి పల్లపు బుద్ధుడు కోనేటి యాదగిరి శేఖర్ దాసరి వెంకన్న దాసరి కిరణ్ కంభంపాటి సత్యనారాయణ పుల్లెంల కోటయ్య, మెట్టు మనోహర్, కాసుల సత్యనారాయణ పంతంగి వెంకన్న గౌడ్, డైరెక్టర్లు గంజి వెంకటేశం బుద్ధ విమల కృష్ణమూర్తి రుద్రారపు లింగస్వామి జిట్ట సాయిలు, అర్చకులు గోవిందు శర్మ దుర్గేష్ శర్మ, శుభం శర్మ, సేవకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవము

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవము చింతల బ్రహ్మయ్య గారిది అంగరంగ వైభవంగా జరిగినది. గత 24 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలను అందించి నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న బ్రహ్మయ్య పెద్ద కాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 8 సంవత్సరాలుగా ఫిజికల్ డైరెక్టర్ విధులు నిర్వహిస్తూ, క్రమశిక్షణకు మారుపేరుగా విద్యార్థులను చైతన్య పారుస్తూ నేషనల్ స్థాయి నుండి జిల్లాస్థాయి వరకు పెద్దకపర్తి విద్యార్థులను చైతన్యపరిచారు. అంతేకాకుండా సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులతో పాటు తాను ఒక విద్యార్థిగా ఉంటూ సాంస్కృతిక కళా పోషణలో విద్యార్థులను ముందడుగులో ఉంచి, విద్యార్థులను తీర్చిదిద్దడంతోపాటు మా పాఠశాలను వదిలి వారు వెళ్లడంమాకు బాధాకరమని సీనియర్ ఉపాధ్యాయులు ,ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ మాట్లాడుతూ భావోద్వేగాలయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటశీ వెంకటేశం(, పి ఈ టి ఇ) వ్యాయామ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, మాజీ ఈ



సర్పంచులు మద్రి జలంధర్ రెడ్డి, కందిమల్ల శిశుపాల్ రెడ్డి, కామినేని దుర్గాకుమార్, తాటి చంద్రమౌళి,ఆవుల జానయ్య, నీలకంఠం నరేష్, చేకూరి గణేష్ ,ఏర్పుల నరసింహా, జెల్లా ప్రశాంత్, ఏర్పుల యాదయ్య, హరీష్ రెడ్డి, గుండెబోయిననరసింహ, ఉపాధ్యాయులు లుకేందర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి,కైలాసం ,లచ్చిరెడ్డి యశోదర, విజయలక్ష్మీ, యాదగిరి రెడ్డి,రాధా, రవీందర్, వెంకటేశం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రేపటి భవిష్యత్తు వినూత్నంగా ఆలోచించే విద్యార్థులదే

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** మేరా యువ భారత్ మరియు తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రఘునాథపాలెం లోని బిసి గురుకుల డిగ్రీ కళాశాల వేదికగా జరిగిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో వినూత్నంగా ఆలోచించినట్లయితే ఎన్నో విజయాలను అందుకోవచ్చు. రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ ద్వారా ఎన్నో పరిశోధనలు విజయవంతం కానున్నాయి అటువంటి ఆవిష్కరణలు చేయాలంటే విద్యార్థులు డిగ్రీ స్థాయి నుండే ఇటువంటి సైన్స్ ఫెయిర్ లో పాల్గొనడం ద్వారా భవిష్యత్తులో విజయాలు సాధించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్ట్ ను సందర్శించి



అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్, సయ్యద్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు షారూక్, మరియు కళాశాల సైన్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

**చౌటుప్పల్,మార్చి 04, క్రైమ్ మిర్రర్ :** అక్రమంగా తరలిస్తున్న పశువులను చౌటుప్పల్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. సిఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం .. నారాయణపూర్ మండలం, కడప గండి తండాకు చెందిన కరెంటోతు గోవర్ధన్(40) మాల్ సంతలో పశువులను కొనుగోలు చేసి తంగడపల్లి గ్రామం మీదుగా ఏపీ28టిఏ 9924 నెంబర్ గల టాటా ఏసీ వాహనంలో నార్కెట్పల్లి తరలిస్తుండగా పోలీసులకు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు తంగడపల్లి గ్రామంలో తనిఖీలు నిర్వహించగా పట్టుబడినట్లు తెలిపారు. ఇందులో రెండు ఆవులు ఒక లేగ దూడ ఉన్నట్లు తెలిపారు. వాహనాన్ని స్వాధీనం చేసుకొని, నిందితుడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



# సమగ్ర పర్యవేక్షణ కమిటీ



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రాల సమగ్ర పర్యవేక్షణ కమిటీని బుధవారం నాడు ఎన్నుకున్నారు కమిటీ చైర్మన గా గ్రామ పంచాయతీ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ కన్వీనర్ గా మురాళ్ళ నవనీత తురిమెళ్ళ కవిత కమిటీ సభ్యులుగా సాపిడి ఉదయశ్రీ మోపిడి దీప్తి రాయల పల్లవి మురాళ్ళ సంధ్యారాణి ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం అరుణ ఆశా వర్కర్లు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## రంగురంగుల హోలీ ఆనందాలకు హరివిల్లు: అనిల్ కుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** పురాణాల హితిహాసంలో హోలిక అనే రాక్షసి పై చెడుపై మంచి విజయానికి ప్రతీక జరుపుకునే ఈ పండుగను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి బల్దియా కార్మికులతో హోళీ సంబరాలు జరుపుకొన్నారు. సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం శ్రమిస్తున్నా వారిని హక్కును చేర్చుకుని వారికి తోడుగా నిలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తురక కాశల సమస్యలను పరిష్కరించాలి

**ఎంపీ రఘునందన్ రావుకు వినతి**



**హైదరాబాద్, మార్చి 04(క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్ సమావేశంలో తురక కాశ అభివృద్ధికై మాట్లాడాలని తురక కాశ నాయకులు రఘునందన్ రావు కు వినతి పత్రాన్ని అందజేశారు. తురక కాశ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ మాట్లాడుతూ.... తురక కాశల కై ప్రత్యేక ఫెడరేషన్ కేటాయించి తురక కాశల అభివృద్ధికి కృషి చేయాలని, పార్లమెంట్ సమావేశంలో తమ గురించి మట్లాడాలని కోరారు. అనంతరం వినతి వినతి పత్రాన్ని అందజేశారు రఘునందన్ రావు మాట్లాడుతూ.. తురక కాశలను తాను దగ్గర నుండి చూసానని, వారి ఆర్థిక పరిస్థితులు తనకు తెలుసని అన్నారు. పార్లమెంటులో తప్పకుండా ప్రస్తావిస్తానని, తురక కాశల అభివృద్ధి గురించి కృషి చేస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్, లీగల్ సెల్ అడ్వైజర్ యామిన్ భాషా,ఉపాధ్యక్షులు షాదుల్లా,వలీ,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గౌస్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు షేక్ మౌలాన,నాయకులు అబ్దుల్ కరీం,గౌస్,రషీద్,హైదర్, ఖధార్,ఆలీ,ఖాసీం, రుక్మద్దీన్,కరీం,హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## నెలకొండపల్లిలో మార్వాడీల హోలీ సంబరాలు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో):** నెలకొండపల్లి మండల కేంద్రంలో మార్వాడి వర్తక సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు మంగళవారం చంద్రగ్రహణం కారణంగా పండుగను ఒకరోజు ఆలస్యంగా జరుపుకున్నారు నెలకొండపల్లిలో సుమారు 20 మార్వాడి కుటుంబాలు ఉన్నాయి వారు అందరూ కలిసి చిన్న పెద్ద తేడా లేకుండా వ్యాపారులు రంగులు చల్లుకుంటూ హోలీ హోలీ అంటూ కేరింతలు కొట్టారు ప్రతి సంవత్సరం వేడుకలను ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని ఈసారి కూడా అత్యంత ఉత్సాహంగా హోలీ వేడుకలు జరుపుకున్నామని మార్వాడి వర్తక సంఘం నాయకులు జస్ రాంజీ, శంకర్ జీ, విశాల్ తెలిపారు



## పలువురికి నివాళులర్పించిన దైద రవీందర్

**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ నియోజకవర్గ కేందంలోని నకిరేకల్ మున్సిపాలిటీ ఉద్యోగైన ముర్సు శీను మాతృమూర్తి ముర్సు కృష్ణవేణి మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## ఘనంగా హోలీ వేడుకలు మరియు శుభాకాంక్షలు వెలువ.....



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** హోలీ పండుగను పురస్కరించుకొని,బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ని వారి నివాసంలో బుధవారం మాదాపూర్ హరిజన బస్తీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఒకరికొకరు రంగులు పూసుకుని, పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. డివిజన్ ప్రజలందరి జీవితాలు ఈ రంగుల వలె సుఖసంతోషాలతో నిండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ ఆత్మీయ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈరన్ రాజు, మహేందర్ , వినోద్ , కృష్ణ , సుధాకర్ , కండకల్ రాజు , ఈ. రాజు , గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆపో్క కాలనీలో అంబరానంటిన హోలీ సంబరాలు

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆపో్క కాలనీలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం హోలీ సందర్భంగా చిన్న,పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ పర్వదినంతో ఆపో్క కాలనీ వీధులన్నీ రంగుల మయంగా మారి సందడి వాతావరణం నెలకొన్నది. మహిళలు చిన్నారులు రంగులు చల్లుకొని జీవితం రంగుల మాయం కావాలని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంగుల కేళి హోలీ వేడుకల్లో చిన్నారులు హ్యాపీ హోలీ అంటూ కేరింతలు కొడుతూ రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏర్వ సరిత మహేష్ నేత, పుష్ప, మహేశ్వరి, జ్యోతి, రచన, రాజేశ్వరి పాల్గొన్నారు.......




# తెలంగాణ రాష్ట్ర, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్....**

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** బుధవారంరోజు మసీద్ బండ కార్యాలయంలో మియాపూర్, హఫీజ్ పేట్ డివిజన్ల నాయకులు , మసీద్ బండ గ్రామ మహిళలు , జిహెచ్ఎంసి కార్మికులతో కలసి హోలీ పండుగ సంబరాలు జరుపుకున్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంత రుతువుకు స్వాగతం పలికే రంగుల సంబరమే హోలీ పండుగ అని. చెడుపై గెలిచిన మంచికి సంకేతమని. సమత, మమతలకు చిహ్నంగా, పేద - పెద్ద తారతమ్యాలు లేకుండా, కులమత భేదాలు లేకుండా రంగుల్లో అంతా కలిసి పోయి ఆనందాలను పంచుకునే పండుగే హోలీ అని తెలుపుతూ, ఈ హోలీ తెలంగాణ రాష్ట్ర, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, ఐశ్వర్యం మరియు సంతోషాన్ని



తీసుకురావాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమణయ్య, సత్య నారాయణ రాజు, గుండె గణేష్ ముదిరాజ్, విష్ణు దత్, రాజు ముదిరాజ్, దేవేందర్ రావు, శ్రీను, శ్రీనివాస్ యాదవ్, రాము,అమర్నాథ్ రెడ్డి, కమలేష్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోలీస్ కబడ్డీ పోటీలకు..తెలంగాణ కెప్టెన్‌గా నల్లగొండ నారి షైక్ నౌషీన్ ఎంపిక

**నల్లగొండ నిఘా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ గర్వించదగ్గ రీతిలో, టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న, ప్రతిభావంతమైన కబడ్డీ క్రీడాకారిణి షైక్ నౌషీన్ జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. జమ్మూ అండ్ కాశ్మీర్ వేదికగా, మార్చి 7 నుండి 13 వరకు జరగనున్న, ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2026 లో, ఆమె తెలంగాణ రాష్ట్ర పోలీస్ జట్టుకు కెప్టెన్‌గా నాయకత్వం వహించనున్నారు. ఇటీవల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం, సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో, యాదాద్రి-ఎ జోన్ తరపున ఆడిన నౌషీన్ జట్టుకు బంగారు పతకం అందించారు. అలాగే 3వ పోలీస్ స్టేట్ మీట్‌లో రజత పతకం సాధించి తన సత్తా చాటారు. ఈ రెండు టోర్నీల్లోనూ ఆమె కెప్టెన్‌గా, వ్యవహరించి జట్టును ముందుండి నడిపించడం విశేషం. షైక్ నౌషీన్ కబడ్డీ క్రీడలో అపారమైన అనుభవం కలిగి ఉన్నారు. ఇప్పటివరకు 20 సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న ఆమె, మూడు సార్లు ప్రతిష్టాత్మకమైన ఇండియన్ క్యాంప్స్‌కు ఎంపికై తన నైపుణ్యాన్ని మెరుగుపరుచుకున్నారు. గత ఏడాది



పంజాబ్‌లోని జలంధర్‌లో జరిగిన, ఆల్ ఇండియా పోలీస్ మీట్‌లోనూ ఆమె తెలంగాణ జట్టుకు సారథ్యం వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు.జిల్లా ఎస్పీ పవార్ అభినందనలు నౌషీన్ సాధించిన ఈ విజయం పట్ల జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ హర్షం వ్యక్తం చేశారు. ఆమెను ప్రత్యేకంగా అభినందిస్తూ, జమ్మూ కాశ్మీర్‌లో జరిగే జాతీయ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రానికి, జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# మార్కండేయ నగర్‌లో ఘనంగా హోలీ సంబరాలు: రంగుల కేరింతలతో సందడిగా మారిన వీధులు

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో హోలీ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వసంత కాల ఆగమనానికి గుర్తుగా జరుపుకునే ఈ రంగుల పండుగను కాలనీవాసులందరూ ఐకమత్యంతో, ఉత్సాహంగా జరుపుకున్నారు.చిన్నా పెద్దా తేడా లేకుండా కాలనీ ప్రజలందరూ ఒకరికొకరు రంగులు పూసుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. హోలీ పాటల మధ్య చిన్నారుల కేరింతలు, నృత్యాలతో మార్కండేయ నగర్ వీధులన్నీ రంగులమయంగా మారాయి.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు గద్దె కృష్ణ, పగిడిమర్రి సూర్యనారాయణ, విడెం రమేష్, కోట శ్యాం కుమార్ మాట్లాడుతూ.. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, మన మధ్య ఉన్న మనస్పర్థలను వీడి అందరూ సోదరభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. జీవితాల్లో సుఖశాంతులో ఐశ్వర్యం మరియు సంతోషాన్ని తీసుకురావాలని అన్నారు. రంగులు చల్లుకుంటూ హోలీ హోలీ అంటూ కేరింతలు కొట్టారు ప్రతి సంవత్సరం వేడుకలను ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని ఈసారి కూడా అత్యంత ఉత్సాహంగా హోలీ వేడుకలు జరుపుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వీడెం రమేష్, కుమార్, ఉడుత సురేష్, కోట పవన్ కుమార్, రావుల నవీన్, బానపోల శివ, గంజి విజయ్, శశి రాజ్, బాత్కువిజయ్ యాదవ్,కోట గీతిక ,కోట విష్ణు ప్రియ, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు ఆమనగల్లు జాతరలో అపశృతి..!

- పలువురి భక్తులకు తీవ్రగాయాలు
- అగ్నిగుండం దాటుతున్న క్రమంలో ఘటన
- చాకచక్యంగా స్పందించిన వేములపల్లి, మాడుగులపల్లి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది



**క్రైమ్ మిర్రర్,వేములపల్లి ప్రతినిధి:** ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన నల్గొండ జిల్లా, వేములపల్లి మండలం పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో కొలువుదీరిన శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి జాతరలో బుధవారం తెల్లవారు జామున 4గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు అపశృతి చోటుచేసుకుంది. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమైన శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి ఏడు హోలీ పండుగ పర్వదినాన పెద్ద ఎత్తున జాతర నిర్వహిస్తారు. మంగళవారం మొదలైన జాతరకు జిల్లాతో పాటు వివిధ మండలాల, గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో జాతర కన్నుల పండువగా కొనసాగింది. ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతున్న శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి జాతరలో ఎన్నడూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని గ్రామస్తులు, భక్తులు ఆవేదన చెందుతున్నారు. జాతరలో ప్రతి సంవత్సరంలాగానే అగ్నిగుండం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకి అగ్నిగుండం దాటుతుండగా పల్లకి వెనకాలే దాటడానికి ప్రయత్నించిన భక్తులు తన మొక్కుల్లో భాగంగా అగ్ని గుండం దాటుతున్న క్రమంలో పలువురు అగ్నిగుండంలో పడి పోయారు. దీంతో పలువురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్పందించిన ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది... తప్పిన పెను ప్రమాదం... జాతర భక్తులతో కిటకిటలాడుతుంది. ఉన్నట్టుండి ఒక్క సారిగా జాతరలో భయంకరమైన అరుపులతో ఆ ప్రాంతం వాతావరణం దద్దరిల్లింది. ఏం జరుగుతుందో తేరుకునేలోపే ప్రమాదం చోటు చేసుకుంది. జాతరలో బుధవారం తెల్లవారు జామున అగ్నిగుండం దాటుతున్న క్రమంలో పలువురు భక్తులు ప్రమాదవశాత్తు అదుపు తప్పి పడిపోయారు. దీంతో వారి పై నుంచే మిగితా భక్తులు దాటివెళ్లారు. దీంతో బందో బస్తు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు, మాడుగులపల్లి ఎస్ఐ కృష్ణయ్య లు......ఏ మాత్రం ఆలస్యం చేయకుండా మెరుపు వేగంతో స్పందించారు. తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వారిని అగ్నిగుండం నుంచి బయటికి తీశారు. పోలీసులు స్పందించిన తీరును అక్కడున్న భక్తులతో పాటు పలువురు అభినందనలు తెలిపారు...

# రంజాన్ పండుగను సామరస్య వాతావరణంలో నిర్వహించుకోవాలి

- మసీదుల వద్ద అధికారులు మౌలిక వసతులు కల్పించాలి
- స్థానిక సంస్థలఅదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదాద్రి జిల్లా, మార్చి04, క్రైమ్ మిర్రర్:** రాబోయే రంజాన్ పండుగను ప్రశాంతంగా, సామరస్య వాతావరణంలో నిర్వహించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాలులో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు,వివిధ కుల సంఘాల నాయకులతో అడిషనల్ ఎస్పీ లక్ష్మీ నారాయణ లతో కలిసి అదనపు కలెక్టర్ పీస్ కమిటీ సమావేశాను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రంజాన్ పండుగను సోదరభావంతో,శాంతి భద్రతలకు భంగం కలగకుండా జరుపుకోవాలన్నారు. ప్రార్థనా స్థలాల వద్ద తాగునీరు,పారిశుధ్యం, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పోలీస్ శాఖ అధికారులు పండుగ రోజుల్లో ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజల సహకారంతో రంజాన్ పండుగను విజయవంతంగా పూర్తి సమన్వయంతో పండుగ జరపాలన్నారు. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ అధికారిని జయమ్మ, మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, సంబంధిత శాఖల అధికారులు, పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలసదనంలోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 4, క్రైమ్ మిర్రర్:** బాలసదనంలోని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం భువనగిరి మీనానగర్ లో గల బాలసదనంను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మిక తనిఖీ చేశారు. బాలసదనంలో ఎంతమంది సిబ్బంది ఉన్నారని,అటెండన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారని,విద్యార్థులు ఏ ఏ తరగతులు చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు.బాలసదనంలో ఉన్న పిల్లలతో కలెక్టర్ ముచ్చటించారు. రుచి కరమైన భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను మీకు ఏమి అయినా కావాలా అని అడగగా పిల్లలు మ్యూజిక్ టీచర్ కావాలని తెలుపగా పిల్లల కోరిక మేరకు మ్యూజిక్ టీచర్ ను తాత్కాలికంగా నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులందరికీ హెల్త్ ప్రొఫైల్ ఉందా అని అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో వాటర్ ఫిల్టర్ పనిచేయడం లేదని తెలపడంతో వెంటనే మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బెడ్ షీట్ లు సరిగా లేకపోవడంతో కొత్త బెడ్ షీట్లు ఇవ్వాలని సూచించారు.అనంతరం నిర్మాణంలో ఉన్న బాలసదనం భవనం యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహా రావు. మున్సిపల్ కమిషనర్ రామలింగం భువనగిరి తహసీల్దార్ జగన్ మోహన్ ప్రసాద్. బీ ఆర్ బీ కో ఆర్డినేటర్ అనంత లక్ష్మి, యశోద,బాలసదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియల్లో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల యాదయ్య కుమార్తె ఐశ్వర్య మనవరాలు ఝాన్సీ మనుమడు పండు మృతి చెందడంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి యాదయ్య కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సామ రాంరెడ్డి మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్ నాయకులు పులిపలుపుల రాములు,గ్రామ ప్రజలు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ను విడుదల చేసిన ఎమ్మెల్యే



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని బండవెల్కిచర్ల గ్రామంలో ఏకశిలా పర్వతంపై వెలసిన శ్రీ పాంబండ రామలింగేశ్వర బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ను పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం విడుదల చేశారు. ఈ బ్రహ్మోత్సవాలు మార్చి 8 2026 నుండి మార్చి 19 2026 వరకు జరుగుతాయని దేవాలయ కార్యనిర్వాహకారి జి బాల నర్సయ్య ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనయ్య, మాజీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, దేవాలయ అర్చకులు పాండు శర్మ, మాజీ కమిటీ సభ్యులు దేవాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద

- అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో బుధవారం ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఆర్యవైశ్య సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు, వాసవి క్లబ్ సభ్యులు, వనిత మహిళా క్లబ్ సభ్యులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని, ఐక్యతకు ప్రతీకగా ఒకే వేదికపై కలిసికట్టుగా హోలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా వీఎన్ సేవా సంకల్ప్ కేసీజీఫ్ జూలూరి రమేష్ బాబు హాజరై హోలీ సంబరాలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యాన్ని అందించాలి

- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలి...
- జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ...
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి భువనగిరి జిల్లా,మార్చి 4,క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ.. ఆసుపత్రిలోని ఎన్ని విభాగాలు ఉన్నాయని, ఎంత మంది డాక్టర్ లు ఉన్నారని, ఎంత మంది సిబ్బంది ఉన్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంతమంది ఇన్ పేషెంట్ గా అడ్మిట్ అవుతున్నారని తెలుసు కున్నారు. ఆసుపత్రిలో ఉన్న వార్డులను కలియ తిరిగారు,ఇన్ పేషెంట్ తో కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారా, మంచి ఆహారం పెడుతున్నారా అని ఆరా తీశారు.రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. అవసరమైన ఔషధాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. గడువు ముగిసిన మందులను చెక్ చేయాలన్నారు. పేషెంట్లకు మందులు ఇచ్చే ముందు ఒకటికి రెండుసార్లు చెక్ చేయాలి అన్నారు. పేషంట్లకి అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు వివిధ రకాల టెస్టులను ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు హెల్త్ ప్రొఫైల్ చెక్ చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వైద్యులు, సిబ్బంది అందరూ అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జీ జీ.హెచ్ లో నిర్మాణంలో అదనపు గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. అవసరమైన ఫర్నిచర్ కోసం ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపర్డెంట్ పాండు నాయక్, డాక్టర్స్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో ఎండీఎంఏ డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్...

- 12.6 గ్రాముల డ్రగ్ స్వాధీనం.....




**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామని మియాపూర్ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు (మార్చి 3వ) మధ్యాహ్నం తేదీ విశ్వంభర కాలనీ పార్క్ సమీపంలో ఒక వోక్స్ వ్యాగన్ కారులో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. దీనిపై వెంటనే స్పందించిన మియాపూర్ పోలీస్, మాదాపూర్ ఎస్ఓటి బృందం మధ్యాహ్నం 2.50 గంటల సమయంలో అక్కడికి చేరుకుని సదరు వాహనాన్ని తనిఖీ చేశారు.పోలీసులను గమనించి నిందితులు పారిపోయే ప్రయత్నం చేయగా, వారిని చేజ్ చేసి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామన్నారు. వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, కార్ డ్యాష్ బోర్డ్‌లోని జిప్‌లాక్ కవర్‌లో తెల్లటి క్రిస్టలైన్ పదార్థం లభ్యమైందన్నారు. డ్రగ్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా అది 12.6 ఎండీఎంఏ గ్రాములు గా నిర్ధారణ అయిందని తెలిపారు. నిందితులు బేరి హనుమంతు (27), భూమని మహేష్ (26), కాసం ఆదర్శ్ (28)లను అరెస్ట్ చేసి విచారించగా, వారు బెంగళూరు నుంచి ఈ డ్రగ్స్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో అధిక లాభాలకు విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. నిందితుల నుంచి డ్రగ్స్‌తో పాటు, ఒక వోక్స్ వ్యాగన్ కారు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రస్తుతం నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, ఈ డ్రగ్ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ కుకట్‌పల్లి జోన్ అదనపు డీసీపీ ఎం. సుదర్శన్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించామన్నారు. డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను నాశనం చేస్తోందన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగం గురించి మీకు ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# కలెక్టరు గారూ...!



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** రైతుల పొలాల గుండా 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ స్తంభాలు, తీగలు వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం, పలు గ్రామాల మీదుగా 765కేవీ బీదర్ – మహేశ్వరం నూతన విద్యుత్ లైన్ ఏర్పాటుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో వ్యవసాయ భూముల వినియోగాన్ని ప్రభావితం చేస్తుందని, పంట ఉత్పత్తిపై కూడా ప్రభావం చూపుతుందని అన్నారు. ఈ మేరకు రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో రైతులు తమ పొలాలను వ్యవసాయానికి వినియోగించుకోకపోగా, క్రయవిక్రయాలకు కూడా వీలు లేకుండా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హై టెన్షన్ స్తంభాలు, విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు న్యాయం జరిగేంతవరకు రైతుల పక్షాన పోరాడతామని, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ, గుదే రాములు యాదవ్, గూడూరు జంగా రెడ్డి, గూడూరు పెంటారెడ్డి, క్యాతిక కృష్ణయ్య కందికంటి శ్రీరాములు, గుదే పర్వత్ కుమార్ యాదవ్, గిరి యాదవ్, గోరేటి శ్రీశైలం, గోరేటి చంద్రశేఖర్, జంగయ్య,యాదయ్య,కేశవులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్ల మండలంలో ప్రభుత్వ భూముల కేటాయింపులో అక్రమాలు

- సమగ్ర విచారణకు జరిపించాలని హెచ్ఆర్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సైని డిమాండ్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లాలో కుల్కచర్ల మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ఉన్న సా.చీశీ.696 ప్రభుత్వ భూమిని విలేకరులకు ఇళ్ల స్థలాలుగా కేటాయిస్తున్న ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సైని డిమాండ్ చేశారు. బుధవారం వారు మీడియా ప్రకటన చేస్తూ మాట్లాడుతూ ఇది సాధారణ పరిపాలనా లోపంమని, ఇది ప్రభుత్వ భూముల దోపిడీకి సమానం అని ఆరోపించారు. ఇప్పటికే ఒకసారి కొంతమంది విలేకరులు ఇళ్ల స్థలాలు పొందిన వ్యక్తులకు మళ్లీ ఇళ్ల స్థలాలు కేటాయింపులు జరగడం తీవ్ర అవినీతికి నిదర్శనమని అన్నారు. మండలంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు చట్టవిరుద్ధంగా ప్రభుత్వం ఇచ్చే జీతాలు తీసుకుంటూ విలేకరులుగా చెలామణి అవుతూ అక్రిడేషన్ కార్డులు పొంది లబ్ధి పొందడం సేవా నియమావళి ఉల్లంఘన కాదా? అని వారు ప్రశ్నించారు.రాజకీయ నాయకులు తమ పార్టీ కార్యకర్తలు, బంధువులకు అనర్హంగా స్థలాలు మంజూరు చేయించడం అధికార దుర్వినియోగమని విమర్శించారు. అర్హులైన నిజమైన విలేకరులకు అన్యాయం చేసి, రాజకీయ ప్రభావంతో లబ్ధి చేకూర్చడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని వారు అన్నారు.ఈ ఇళ్ల స్థలాల కేటాయింపులో పారదర్శకత లోపించిందని తెలిపారు. ఇప్పటికే ఒకసారి ఇళ్ల స్థలాలు పొందిన వ్యక్తులకు మళ్లీ కేటాయింపులు జరిగినట్లు సమాచారం ఉందన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు విలేకరులుగా చెలామణి అవుతూ అక్రిడేషన్ కార్డులు పొంది లబ్ధి పొందినట్లు ఆరోపించారు.రాజకీయ నాయకులు తమ పార్టీ కార్యకర్తలకు, బంధువులకు అనర్హంగా స్థలాలు మంజూరు చేయిస్తున్నారని విమర్శించారు. అర్హత ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించకుండా కేటాయింపులు జరిగాయని ఆయన అన్నారు.ప్రభుత్వ ఉద్యోగి ఒకేసారి ఉద్యోగం నిర్వహిస్తూ విలేకరిగా గుర్తింపు పొందడం చట్టబద్ధమా? ఇప్పటికే లబ్ధి పొందిన వారు మళ్లీ ఎలా అర్హులవుతారు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని వారు కోరారు.విచారణ పూర్తయ్యే వరకు స్థలాల రిజిస్ట్రేషన్, పట్టాల జారీ తాత్కాలికంగా నిలిపివేయాలని, అనర్హుల కేటాయింపులను రద్దు చేసి భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులపై విజిలెన్స్ విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ప్రజా ప్రయోజన దృష్ట్యా ఈ అంశంపై సంబంధిత జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొడక్షన్ సర్వీస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సైని డిమాండ్ చేశారు.